
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
సోమవారం 4 డిసెంబర్ 2023 : పేజీలు 8

# పట్నం బిఆర్ఎస్‌కే పట్టం




- రాష్ట్రంలో కాంగ్రెస్‌కే అధికారం
- నగరంలో బీఆర్ఎస్ క్లీన్‌స్వీప్
- పట్నంలో బోణీ కొట్టని అధికార పార్టీ
- నగర వోటర్లు బీఆర్ఎస్ వైపే

హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణ ఎన్నికల అనంతరం ఉత్కంఠభరితంగా ఎదురుచూచిన ప్రజల తీర్పు వెలువడింది. ఇందులో అప్రతిహతంగా రాష్ట్రంలో 64 సీట్లతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. పదేళ్ల కెసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వానికి నేటితో తెరపడి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొత్త ప్రభుత్వం తెలంగాణలో పురుడుపోసుకుంది. ఇందుకు పూర్తి భిన్నంగా రాజధానిలో అన్ని చోట్లా గులాబీ జెండా రెపరెపలాడింది. గ్రేటర్‌లో గల 26 స్థానాలకుగాను 7 ఎంఐఎం, 1 బిజెపి మినహా అన్ని స్థానాల్లోనూ బిఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధించారు. రాజధాని మినహా రాష్ట్రంలో ఎక్కడా కూడ తన బిఆర్ఎస్ తన ప్రభావాన్ని చూపలేకపోయింది. రాష్ట్రంలో అత్యధిక మెజార్టీ వస్తుందనుకున్న హరీశ్‌రావు కంటె రాజధానిలో గెలిచిన బిఆర్ఎస్ అభ్యర్థులందరూ అత్యధిక మెజార్టీతో గెలుపొందడం కొసమెరుపు. సెటిలర్స్, సీమాంధ్రులు అత్యధికంగా ఉన్న రాజధానిలో ఓటర్లు బిఆర్ఎస్ వైపు మొగ్గు చూపడం విశ్లేషకులకు సైతం ఆశ్చర్యం కలిగించింది. రెండు చోట్ల పోటీ చేసిన కెసిఆర్ సైతం ఒకచోట పరాజయం పాలైనప్పటికీ హైదరాబాద్‌లోని అన్ని స్థానాల్లో బిఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొంది బిఆర్ఎస్ పార్టీ పరువు నిలబెట్టారు. రాష్ట్రం మొత్తం వెల్లువిరిసిన కాంగ్రెస్ రాజధానిలో మాత్రం బోణీ కొట్టలేకపోయింది. చివరి నిమిషంలో బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి చేరి పోటీ చేసిన మైనంపల్లి హనుమంతరావుతో సహా సీనియర్ నాయకులైన మధుయాష్కీ, అజారుద్దీన్ లాంటి వారికి కూడా గెలుపు అవకాశాలు రాజధానిలో దక్కలేదు. అలాగే ఎంఐఎం పార్టీ క్రితం లాగే తన స్థానాలను నిలబెట్టుకోగలిగింది. నగరంలో ప్రభావం చూపిస్తదనుకున్న బిజెపి, జనసేన పొత్తు ఒక్క గోషామహల్‌లో తప్ప తన ప్రభావం ఎక్కడా చూపలేకపోయింది. బిజెపి అధ్యక్షుడు కిషన్‌రెడ్డి స్థానిక నియోజకవర్గమైన అంబర్‌పేట్‌లో సైతం బిజెపి అభ్యర్థిపై బిఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేశ్ విజయం సాధించారు. దీంతో బిజెపి శ్రేణులు తీవ్రనిరాశ నిస్పృహలకు గురయ్యారు.

## బిఆర్ఎస్ సంబురాలు

- నమ్మకంతో గెలిపించిన ఎల్బీనగర్ ప్రజలకు కృతజ్ఞతలు
- ప్రజల మధ్య ఉంటు ప్రజా సంక్షేమం కోసమే పని చేస్తా
- మరింత బాధ్యతగా, నిజాయితీగా వ్యవహరిస్తాను
- అభివృద్ధి అంటే ఎల్బీనగర్ అన్న రీతిలో ముందుకు సాగుతా
- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃనిరంతరం ప్రజల మధ్య ఉంటు ప్రజా సంక్షేమమే ద్యేయంగా పని చేస్తానని ప్రజల నమ్మకానికి అనుగుణంగా ఎల్బీనగర్ ను మరింత అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. తనపై నమ్మకంతో తనను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించిన ఎల్బీనగర్ ప్రజలకు మిగతా 2లో

## హ్యాట్రిక్ రికార్డును సాధించిన ఎమ్మెల్యే టి. రాజాసింగ్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గోషామహల్ నియోజకవర్గం ఏమ్మెల్యేగా బి.జె.పి. పార్టీ అభ్యర్థిగా టి. రాజాసింగ్ ఏన్నికల్లో ఘన విజయం సాధించి ,హ్యాట్రిక్ రికార్డును సాధిం చారు. ఆది వారం కోఠిలోని మహిళా కళాశాలలో జరిగిన ఏన్నికల లేక్కింపు అనంతరం గోషామహల్ నియోజకవర్గం ఏన్నికల రిటర్నింగ్ అధి కారి వి. విక్టర్ ప్రత్యేకంగా మిగతా 2లో

## ప్రజలకు రుణపడి ఉంటా

### బిఆర్ఎస్ ఎమ్మెల్యే పద్మారావు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ నియోజకవర్గంలో నిరంతరం తాను ప్రజలకు అందుబాటులో నిలిచి తన వంతు సేవలు అందించానని, సీతాఫలమండిలో కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకొని ప్రజా సమస్యలను మిగతా 2లో

## శేరిలింగంపల్లిలో హ్యాట్రిక్ విజయం

### సాధించిన అరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : రాష్ట్రంలోనే అతిపెద్ద నియోజకవర్గమైన శేరిలింగంపల్లిలో బీఆర్ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీ భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయం సాధించారు. 47134 ఓట్ల భారీ మెజార్టీతో ఘన విజయం సాధించి తనకు తిరుగులేదని అరెకపూడి గాంధీ నిరూపించారు .శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో మొత్తం 7 లక్షల 32వేల 506 మంది ఓటర్లు ఉండగా అందులో 3 లక్షల 57వేల 812 ఓట్లు పోలయ్యాయి. వురుష ఓటర్లు 3 లక్షల 88 వేల 482 మంది ఉండగా లక్ష 87వేల 251 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మహిళ ఓటర్లు 3 లక్షల 43 వేల 876 మంది ఉండగా వారిలో లక్ష 70 వేల 176 మంది ఓటు వేశారు. థర్డ్ జెండర్లు 49 మంది ఉండగా అం దులో 22 మంది ఓటు వేశారు. మొత్తం 48.85 శాతం పోలింగ్ మిగతా 2లో



- 47134 ఓట్ల భారీ మెజార్టీతో గాంధీ గెలుపు
- ప్రజా సంక్షేమ పథకాలు అభివృద్ధే గెలిపించాయి అరెకపూడి గాంధీ
- సంబరాలు చేసుకున్న బిఆర్ఎస్ కార్యకర్తలు,నాయకులు

# శేరిలింగంపల్లిలో హ్యాట్రిక్ విజయం

## సాధించిన అరెకపూడి గాంధీ





**మొదటి పేజి తరువాయి :**నమోదు అయింది.సెటిలర్స్ అత్యధికంగా ఉన్న ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించవచ్చనే ఊహాగానాలను పటాపంచలు చేస్తూ .గతంలో టీడీపీ నుంచి గెలుపొందిన గాంధీ 75 వేల పైచిలుకు ఓట్ల ఆధిక్యంతో గెలుపొందిన విషయం తెలిసిందే. మూడో సారి కూడా బీఆర్ఎస్ నుంచి భారీ మెజార్టీ సాధించి శేరిలింగంపల్లిలో తనకు తిరుగులేదని మరో సారి రుజువు చేసుకున్నారు..మొదటి రౌండ్ నుండి కారు జోరును ఇతర పార్టీలు అందుకోలేక పోయాయి .శేరిలింగంపల్లిలో గాంధీకి 1,56,577 ఓట్లు రాగ ,కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్ కు 109937 ఓట్లు వచ్చాయి.బీజేపీ అభ్యర్థి రవికుమార్ యాదవ్ 79664 ఓట్లతో మూడవ స్థానంలో నిలిచారు.

**బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్యనే పోటాపోటీ..** ఈ ఎన్నికల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య పోటీ నడిచింది. గత ఎన్నికల్లో బీఆర్ఎస్, టీడీపీ మధ్య పోటీ నెలకొనగా ఈసారి మాత్రం సైకిల్ పార్టీ చేతులెత్తేయడంతో పాటు వారు దాదాపుగా కాంగ్రెస్ పార్టీకి సపోర్ట్ చేయడంతో ఈసారి సెకండ్ ప్లేస్ కు వచ్చింది. కాంగ్రెస్, అటు బీజేపీ కూడా కొన్ని రౌండ్లలో సెకండ్ ప్లేస్ లో నిలిచాయి. బీజేపీ గట్టి పోటీ ఇస్తుందని షెడ్యూల్ ముందు వరకు అంతా భావించినా ఎన్నికల నాటికి ఆ పార్టీ వెనకబడి పోయింది. దీంతో కాంగ్రెస్ రేసులోకి వచ్చింది. అటు కర్ణాటక ఫలితాలతో క్రమంగా వుంజుకున్న కాంగ్రెస్ ఈసారి శేరిలింగంపల్లిలో రెండవ స్థానాన్ని చేజిక్కించుకుంది.

**ప్రజా సంక్షేమ పథకాలు అభివృాఎద్ధే గెలిపించాయి..** ముఖ్యమంత్రి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రజాధారణ పొందాయని పథకాలు,చేపట్టిన అభివృాఎద్దే తన విజయానికి కారణమని ఎమ్మెల్యే గాంధీ అన్నారు.సమీప ప్రత్యర్ధులు జగదీశ్వర్ గౌడ్,రవికుమార్ యాదవ్ లపై భారీ మెజార్టీతో గెలుపొందిన గాంధీ విలేకరులతో మాట్లాడుతూ తన విజయానికి కృాఎషి చేసిన కార్పొరేటర్లకు, నాయకులకు,కార్యకర్తలకు ఆయన కృాఎతజ్ఞతలు తెలిపారు. మరింత బాధ్యతగా శేరిలింగంపల్లిని అభివృాఎద్ధి చేస్తానని అరెకపూడి గాంధీ అన్నారు. ప్రజోపయోగమైన ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ విజయానికి సీఎం కృాఎషి చేసారని అన్నారు.శేరిలింగంపల్లిలో కోట్ల రూపాయల వ్యయంతో అభివృాఎద్ధి పనులు చేపట్టామని,తానూ చేసిన అభివృాఎద్ధిని కూడా చూసి ప్రజలు తనను ఆదరించారని ఎమ్మెల్యే గాంధీ చెప్పారు.శేరిలింగంపల్లి ప్రజలకు తాను రుణపడి ఉంటానని వారి సేవకే తన జీవితం అంకితమని గాంధీ అన్నారు.

**సంబరాలు చేసుకున్న బిఆర్ఎస్ కార్యకర్తలు,నాయకులు...** అరెకపూడి గాంధీ హ్యాట్రిక్ విజయం సాధించడంతో బీఆర్ఎస్ శ్రేణులు,నాయకులు, కార్యకర్తలు,అభిమానులు టపాసులు పేల్చి,స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు.శేరిలింగంపల్లిలో గాంధీకి తిరుగులేదని మరోసారి నిరూపించారని అన్నారు.

## కెసిఆర్ కుటుంబ నియంత పాలనకు అంతంచేసినందుకు రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు- సి.ఆర్.స్వరూపారాణి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః తెలంగాణ రాష్ట్రంలో గత 10ఏళ్లలోపువరకు రాష్ట్రాన్ని నిజాం వారసుడిగా నియంత పాలనను చేపట్టిన కె.సి.ఆర్.కు,రాష్ట్ర ప్రజలందరో మరోసారి ఉధ్యమించి,కె.సి.ఆర్. నియంత పాలనను అంతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ తరపున టి.పి.సి.సి. అధ్యక్షులు రేవంత్‌రెడ్డి చేతిలో బి.ఆర్.ఎస్. పార్టీ చావు దెబ్బతిందని,నియంత పాలనను అంతంచేసిన ఘనత రేవంత్‌రెడ్డికే దక్కిందని, బి.ఆర్.ఎస్.పార్టీ పాల నను అంతం చేసినందుకు కాబోయే తెలంగాణ రాష్ట్ర సి.ఎం. రేవంత్‌రెడ్డికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తున్నట్లు జన్మభూమి మహిళా మండలి అధ్యక్షురాలు సి.ఆర్. స్వరూపారాణి తెలిపారు. ఆదివారం విజయనగర్‌కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని గత 9ఏళ్ళకుపైగా అన్ని రకాల వనరులను దోపిడి చేయడమేగాక, కుటుంబబ పాలనతో రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణ రాష్ట్రంగా చేసి,రాష్ట్ర ప్రజలమీద అప్పులు చేసిన ఘనతకూడ కె.సి.ఆర్.కే దక్కిందన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలోని ముఖ్యమంత్రులు దోచుకోలేని సంపాదనను కె.సి.ఆర్. దోచుకుని,రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ కాదుసుమా,మట్టి తెలంగాణగా మార్చిన ఘనతకూడ కె.సి.ఆర్.కే దక్కిందని ఆమె ఏద్దేవా చేశారు. పదేళ్ళలోపు కాలంలో కె.సి.ఆర్. సి.ఎం.గా వ్యవహారిస్తూ,ఆయనతోపాటు కొడుకు,బిడ్డ,అల్లుడుకల్పి ఏకంగా 6లక్షల కోట్ల మేరకు రాష్ట్రాన్ని దోచుకుని,తెలంగాణ రాష్ట్రాన్ని దేశ స్థాయిలో నవ్వులపాలు చేశారని ఆమె విమర్శించారు.




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః కార్వాన్ నియోజకవర్గం మజ్లీస్ పార్టీ ఏమ్మెల్యే అభ్యర్ధిగా కౌసర్‌మోహియుద్దీన్ అసెంబ్లీ ఏన్నికల్లో బి.జె.పి. అభ్యర్ధి టి. అమర్‌సింగ్‌మీద విజయం సాధించి,హ్యాట్రిక్ రికార్డును సాధించారు. ఈ సందర్భంగా ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ మాట్లాడుతూ తన గెలుపుకుకోసం అహర్నిశలు పాటుపడిన పార్టీ నేతలకు,కార్యకర్తలకు,వివిధ కుల,యువజన,బస్తీ సంఘాలకు, స్థానిక ప్రజలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు.



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః కార్వాన్ ఏమ్మెల్యేగా ముచ్చటగా మూడోసారి ఘన విజయం సాధించిన ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్‌ను ఆదివారం ఆయన ఫోటోగ్రాఫర్ అయిన అబ్బాస్ ప్రత్యేకంగా ఏమ్మెల్యేనుకల్పి శుభాభివందనాలు తెలియజేశారు.

# బిఆర్ఎస్ సంబురాలు

**మొదటి పేజి తరువాయి :**కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ఎన్నికల్లో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి విజయం సాధించడం పట్ల వనస్థలిపురం లోని జిఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బిఆర్ఎస్ శ్రేణులు సంబురాలు చేసుకున్నారు. టపాసులు పేల్చి మితాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో విపక్షాలు కుట్రలు, స్వపక్షంలోని కట్టప్పలు ఎన్ని కుతంత్రాలు పన్నినా ఎల్బీనగర్ ప్రజలు చూపిన ఆదరణ ఎన్నటికి మురులేనిదన్నారు. కాంగ్రెస్, బిజెపి అభ్యర్దులు ఈ ఎన్నికల్లో తాను గెలిస్తే మా అరాచకాలు, అవినీతి, అక్రమాలు, ఆగడాలు కొనసాగవని, నన్ను ఓడించేందుకు అనేక ఆరోపణలు, ఆసత్యాలు, అవాస్తవాలు ప్రచారం చేవారని, పోస్టర్లు వేశారు, కరపత్రాలు పంచారు, సోషల్ మీడియాలో విద్వేషం వెదజల్లడంతో భూకబ్జాదారుడని, వేల కోట్లకు పడగలెత్తాడని అభూత కల్పనలు సృష్టించారని ఎమ్మెల్యే అసహనం వ్యక్తం చేశారు. స్వపక్షంలో కూడా అనేక మంది కట్టప్పలు వెన్నుపోటు పొడిచారని, అనైతిక ఒప్పందాలు, రహస్య సమావేశాలు చీకటి బాగోతాలకు పాల్పడ్డారన్నారు. ఎవ్వరు ఎన్ని కుట్రలు చేసినా కూడా చెక్కుచెదరని నమ్మకంతో సడలని విశ్వాసంతో ఇంటి ముందు అభివృద్ధి, కంటి ముందు అభ్యర్ది అనే నినాదాన్ని గుర్తించి సుపరిపాలన కావాలంటే మళ్లీ సుధీర్‌రెడ్డి రావాలని ఎల్బీనగర్ ప్రజలు చూపిన విజ్ఞత నా జీవితాంతం మరిచిపోలేనిదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేందుకు నిరంతరం సంక్షేమం అభివృద్ధి, బధ్రత కోసం పని చేస్తానని, మరింత బాధ్యతగా, నిజాయితీగా వ్యవహరిస్తానని అభివృద్ధి అంటే ఎల్బీనగర్ అన్న రీతిలో కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హ్యాట్రిక్ రికార్డును సాధించిన ఎమ్మెల్యే టి. రాజాసింగ్

**మొదటి పేజి తరువాయి :**

టి. రాజాసింగ్‌కు ఏన్నిక గెలుపు ధృవీకరణ పత్రాన్ని అందజే శారు. ఇదే నియోజకవర్గంనుంచి బి.ఆర్.ఎస్. పార్టీ అభ్యర్ధిగా ఏన్నికల బరిలో దిగిన నందకిశోర్ వ్యాస్ ఏన్నికల ప్రచారంలో ప్రజలముందు ఎన్నో కల్లబొల్లి కబుర్లు చెప్పారు. అంతేందుకు తాను ఈసారి ఓడిపోతే ఏకంగా రాజకీయ సన్యాసం తీసుకుంటానని బహిరంగంగా ప్రకటించారు. వాస్తవానికి ఈసారి జరిగిన ఏన్నికల్లో ప్రస్తుత ఏమ్మెల్యే టి. రాజాసింగ్‌మీదకూడ స్థానికుల్లో,ఉత్తరాదివారిలో,పార్టీ నేతల్లోకూడ ఎంతో వ్యతిరేకతకు తోడుగా బి.ఆర్.ఎస్. పార్టీ అభ్యర్ధి నందకిశోర్ వ్యాస్‌కూడ ఆర్థికంగా బలంగా ఉండడమేగాక,ఆయన వెంట బలమైన క్యాడర్ ఉన్నప్పటికి,చిట్టచివరికి బి.జె.పి. అభ్యర్ధి టి. రాజాసింగ్ చేతిలో నందకిశోర్ వ్యాస్ ఓటమి పాలయ్యారు. ఉత్తరాది ఓటర్ల ఓట్లను రాబట్టడంలో నందకిశోర్ వ్యాస్ ఎంతో ప్రయత్నించినప్పటికి,ఆయన కల సఫలం కాలేదు. బల్దియా ఏన్నికల్లో బేగంబజార్ డివిజన్‌నుంచి ఆమె కూతురు పూజా వ్యాస్‌కూడ ఏన్నికల్లో పోటీచేసి ఓటమి పాలయిన విషయం స్థానిక ప్రజలకు తెలిసిందే. గోషామహల్ నియోజకవర్గంలో అత్యధిక స్థాయిలో ఏన్నికల ప్రచారం నిర్వహించడమేగాక, కె.టి.ఆర్. రోడ్డు షోకు ఏకంగా సుమారు 5వేల మహిళలతో రోడ్డు షోను ఎంతో దిగ్విజయం చేశారు. ఈ రోడ్డు షోలో పాల్గొన్న కె.టి.ఆర్. మహిళ సంఖ్యనుచూసి ఎంతో ఆశ్చర్యానికి గురిఅయ్యారు. ఏన్నికల్లో విచ్చలవిడిగా డబ్బులుకూడ ఎంతో ఖర్చుచేసినప్పటికి ఏన్నికల్లోమాత్రం నందకిశోర్ వ్యాస్ ఫలితాలు ఆశించిన స్థాయిలో రాకపోవడంతో ఆయన ఒక్కసారిగా నిరాశకు గురిఅయ్యారు. అదే బి.జె.పి. పార్టీ తరపున ఏన్నికల్లో పోటీచేసిన ఏమ్మెల్యే టి. రాజాసింగ్‌మాత్రం ఏన్నికల్లో ఏమాత్రం డబ్బులు ఖర్చు చేయకుండానే ఏన్నికల్లో ఘన విజయం సాధించి, హ్యాట్రిక్ రికార్డును సాధించడం ఎంతో గమనార్హం. గతంలో జరిగిన రెండు సార్లు అసెంబ్లీ ఏన్నికల్లో అంతకుముందు జరిగిన బల్దియా ఏన్నికల్లో మంగళ్‌హాట్ డివిజన్ కార్పొరేటర్‌గా ఏన్నికల బరిలో నిలిచినప్పుడుకూడ రాజాసింగ్ ఏన్నికల్లో డబ్బులు ఖర్చు చేయకుండానే ఏన్నికల్లో విజయం సాధించారు. మొత్తానికి ఏమ్మెల్యే టి. రాజాసింగ్ ఏమాత్రం డబ్బులు ఖర్చు చేయకుండా ఏన్నికల్లో గెలుపొందుతున్న ఏమ్మెల్యేల్లో టి. రాజాసింగ్ రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉండడం ఎంతో గమనార్హం.

# ప్రజలకు రుణపడి ఉంటా

**మొదటి పేజి తరువాయి :**

పరిష్కరించేందుకు శ్రమించానని, అందుకే ప్రజలు తనను ఆదరించారని పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా కౌంటింగ్ కేంద్రం వద్ద విలేఖరులతో మాట్లాడుతూ వెల్లడించారు. ప్రచారం సందర్భంగా తన పాదయాత్ర సమయంలోనే ప్రజల నచి సానుకూల సంకేతాలు అందాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అనుకూల పవనాలు వీచి తమ ప్రభుత్వం వైదొలగడం ఆవేదనకు గురి చేస్తోందని పద్మారావు గౌడ్ పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా తనకు కల్పించిన అధికారాన్ని బాధ్యతగా నిర్వర్తిస్తానని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు.

# రాష్ట్ర చెప్పిందే నిజమైంది

## ఎగ్జిట్ పోల్... ఎగ్జాక్ట్ పోల్

### రాజనీతి స్ట్రాటజీస్ (రాష్ట్ర) అధినేత ఎర్రబెల్లి రజినీకాంత్




హైదరాబాద్, మేజర్ న్యూస్: రాజనీతి స్ట్రాటజీస్ (రాష్ట్ర) సంస్థ పొలిటికల్ మేనేజ్ మెంట్ చేయడం లో, సర్వేలు నిర్వహించడంలో అత్యంత అనుభవం, సాంకేతిక పరిజ్ఞానం, విశ్వసనీయత కలిగిన సంస్థ. 2018 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో, 2019 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో, ఆ తర్వాత వచ్చిన దుబ్బాక, హుజూర్ నగర్, హుజూరాబాద్, మునుగోడు ఉప ఎన్నికల్లో ప్రత్యక్షంగా పనిచేసి, సర్వేలు నిర్వహించి, అభ్యర్థుల విజయావకాశాలను ముందే స్పష్టంగా వెల్లడించింది. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో కూడా అనేక సర్వేలు నిర్వహించాం. లక్షల్లో శాంపిల్స్ సేకరించాం. వీటి ఆధారంగా అభ్యర్థుల విజయావకాశాలను ఎప్పటికప్పుడు అంచనా వేశామని తెలిపారు. దీని ఆధారంగా 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 56 స్థానాలకు 5 సీట్లు అటుఇటుగా, బీఆర్ఎస్ పార్టీకి 45 స్థానాలకు 5 సీట్లు అటుఇటుగా, బిజెపి కి 10 స్థానాలకు 2 సీట్లు అటుఇటుగా, ఎంఐఎం పార్టీకి 7 స్థానాలకు 7 స్థానాలని, ఇతరులకు 1 సీటు వస్తుందని చెప్పాం. చెప్పినట్లుగానే కాంగ్రెస్ పార్టీకి 61 స్థానాలకు పైగా, బీఆర్ఎస్ కు 40 స్థానాలు, బిజెపికి 8 స్థానాలు, ఎంఐఎంకు 7 స్థానాలు వచ్చాయి. ఇతరులలో సిపిఐకు ఒక స్థానం లభించిందన్నారు. ఎన్నికల ప్రజా తీర్పులో రాష్ట్ర సంస్థ ప్రజా నాడిని ఒడిసి పట్టిందని, అత్యంత శాస్త్రియతతో చెప్పిన అంకెలు అక్షరాల నిజమయ్యాయని, ఎన్నికల నిర్వహణలో, సర్వేలు జరపడంలో, వాటిని విశ్లేషించడంలో మా అనుభవం అత్యంత విశ్వసనీయమైందని నిరూపణ జరిగింది.



ఇందుకు మా ఉద్యోగులందరికీ ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులోనూ జరిగే ఎన్నికల్లోనూ మా సంస్థ పార్టీలకతీతంగా ప్రజల ఆకాంక్షలను, విశ్వాసాలను ప్రతిబింబించే విధంగా, ఫలితాలను అందిస్తుందని తెలియజేస్తున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే విధంగా ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు కృషి చేస్తామని హామీ ఇస్తున్నట్లు తెలిపారు.

## జూబ్లీహిల్స్ నుంచి మూడో సారి గెలుపొందిన మాగంటి

### 16490 ఓట్ల మెజార్టీ తో విజయం సాధించిన మాగంటి గోపినాధ్




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ సిట్టింగ్ ఎంఎల్ఏ మాగంటి గోపినాథ్ మరోసారి విజయం సాధించారు. జూబ్లీహిల్స్ నుంచి బిఆర్ఎస్ అభ్యర్థి గా బరిలో దిగిన మాగంటి గోపినాథ్ సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీచేసిన అజారుద్దీన్ పై 16490 ఓట్ల మెజార్టీ తో విజయం సాధించారు. టిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి గోపీనాథ్ కి 80328 ఓట్లు రాగ, కాంగ్రెస్ అభ్యర్థి మహమ్మద్ అజారు ద్దీన్ 63838 ఓట్లు వచ్చాయి. బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి 25756 ఓట్లు, ఎంఐఎం అభ్యర్థి మహమ్మద్ ఫలాజుద్దీన్ కి 7829 ఓట్లు వచ్చాయి. మాగంటి మెజారిటీ 16,490–ఓట్లు వచ్చాయి. పోస్టల్ బ్యాలెట్ లో 153 తగ్గింది. ఫైనల్ మెజారిటీ 16337 . వరుసగా మూడో సారి మాగంటి గోపి నాధ్ విజయం సాధించారు. మాగంటి విజయం తో కార్యకర్తలు సంబురాలు జరువుకున్నారు. బీజేపీ నుంచి పోటీ చేసిన లంకల దీపక్ రెడ్డి మూడో స్థానం ఉన్నారు.

# బిజెపి రాష్ట్రంలో పటిష్ఠమైంది

- ఓట్ల శాతం పెరిగింది సీట్లు పెరిగాయి
- ఒక స్థానం నుండి 8 వరకు ఎదిగాం
- రాబోయే రోజుల్లో తెలంగాణలో బిజెపి అధికారం ఖాయం
- బీసీ ముఖ్యమంత్రి బిజెపితోనే సాధ్యం
- బిజెపి మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు షేక్ షాజహాన్



హైదరాబాద్, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ మరింత పటిష్టమైందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ నాయకులు షేక్ షాజహాన్ స్పష్టం చేశారు తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల ఫలితాలను దృష్టిలో పెట్టుకొని ఆయన మీడియాతో మాట్లాడారు. 2018 సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కేవలం ఒకే సీటుతో పరిమితమైందని ఆ తదుపరి జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ నాలుగు పార్లమెంటు స్థానాలు గెలుపొందని తెలిపారు. ఆ తదుపరి జరిగిన దుబ్బాక, ఉప ఎన్నికలు హుజురాబాద్ ఉప ఎన్నికలు చరిత్ర సృష్టించేలా ఫలితాన్ని తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో సైతం భారతీయ జనతా పార్టీ 49 డివిజన్ లో గెలుచుకొని చరిత్ర సృష్టించింది అన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో 8 స్థానాలు కైవసం చేసుకుని ఏకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి పోటీ చేసిన కామారెడ్డి నియోజకవర్గంలో కేసీఆర్ ను ఓడించి చరిత్ర సృష్టించింది అన్నారు. ఈ దఫా ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తే బీసీని ముఖ్యమంత్రి చేస్తామనడం అది చారిత్రాత్మక ఘట్టమన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రం లో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని షేక్ షాజహాన్ స్పష్టం చేశారు.

## గోషామాల్ గడ్డ .... రాజాసింగ్ అడ్డ



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : బిజెపి అభ్యర్థి రాజాసింగ్ గెలువుతో గోషామాల్ గడ్డ మరోసారి రాజాసింగ్ అడ్డగా నిరూపితమైందని గన్ ఫౌండ్రి కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్ విశ్వ అన్నారు. ఈ మేరకు ఆదివారం విడుదలైన ఎన్నికల ఫలితాలలో మూడోసారి రాజాసింగ్ విజయం సాధించడంపై మహిళలు కార్పొరేటర్ ఆధ్వర్యంలో తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. స్వీట్లు పంచుకొని, బాణాసంచా కాలుస్తూ , విజయకేతనం చూపిస్తూ తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ విజయంతో గోషామాల్ లో బిజెపి పార్టీకి తిరుగు లేదని బహిర్గతమైనదని తెలిపారు. ఎమ్మెల్యే రాజాసింగ్ ,ప్రధాని మోడీ నాయకత్వంలో పార్టీ పటిష్టతకు తాము మరింత కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో రాజాసింగ్ విజయం కోసం రాత్ర ,పగలు తన వెంట తిరిగిన మహిళా కార్యకర్తలకు కార్పొరేటర్ కృతజ్ఞతలు తెలిపారు.

## రేవంత్‌రెడ్డి గెలుపుతో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (డిసెంబరు 3): అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఆదివారం టీపీసీసీ అధ్యక్షుడు, కాంగ్రెస్ అభ్యర్థి రేవంత్‌రెడ్డి భారీ మెజారిటీతో గెలుపొందడంతో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు సంబరాలు జరుపుకున్నారు. బొంరాస్‌పేట్ మండల పరిధిలోని మెట్లకుంట గ్రామానికి చెందిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జయక్రిష్ణను పార్టీ నాయకులు శాలువాలతో సన్మానించారు. మెట్లకుంట గ్రామం నుంచి అత్యధికంగా కాంగ్రెస్ పార్టీకి 653 మెజారిటీ రావడంతో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ గెలుపు ప్రతీ కార్యకర్త విజయమని, కార్యకర్తల క్రుషి ఫలితంగానే రేవంత్‌రెడ్డి గెలుపు సాధ్యపడిందన్నారు. అనంతరం కాంగ్రెస్‌పార్టీ విజయోత్సవ ర్యాలీని కార్యకర్తలు, నాయకులు నిర్వహించారు. టపాసులు పేల్చుతూ ఒకరికొకరు స్వీట్లు తినిపించుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాంగోపాల్‌రెడ్డి, దశరథ్‌యావ్, హాజీబాబా, మల్లేశంనాయకుడు, రఘుపతిరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, బాబుమీయ, శ్యామయ్యయాదవ్, సావుకారి చిన్నసత్తయ్య, హన్మంతు, వెంకటయ్య, శివయాదవ్, వినోద్, బైరమ్ అశోక్ పాల్గొన్నారు.



## సీపీఎం పార్టీని ఆదరించి ఓట్లు వేసిన ప్రజలందరికి కృతజ్ఞతలు

### సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల యాదయ్య




మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 03) : గత నెల 30న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఎం పార్టీ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు అభ్యర్థి పగడాల యాదయ్యకు ఓటు వేసిన పార్టీ కార్యర్తలకు, ప్రజలకు ఆయన ఆదివారం కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. గత ప్రభుత్వంలో ప్రజలు ఎదుర్కొన్న సమస్యలను పరిష్కారం చేయాలని కోరారు.

# గ్రేటర్‌లో విజేతలు వీరే...


తలసాని శ్రీనివాస్ యాదవ్
సనత్‌నగర్
అధిక్యం : 41827


పద్మారావు
సికింద్రాబాద్
అధిక్యం : 45240


వివేకానంద్
కుత్బుల్లాపూర్
అధిక్యం : 85576


మర్రి రాజశేఖర్‌రెడ్డి
మల్కాజ్‌గిరి
అధిక్యం : 49530



మాగంటి గోపీనాథ్
జూబ్లీహిల్స్
అధిక్యం : 13551


దానం నాగేందర్
ఖైరతాబాద్
అధిక్యం : 22010


మాధవరం కృష్ణారావు
కూకట్‌పల్లి
అధిక్యం : 70387


దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి
ఎల్‌బీ నగర్
అధిక్యం : 18918


లాస్య నందిత
కంటోన్మెంట్
అధిక్యం : 17169


అరెకపూడి గాంధీ
శేరిలింగంపల్లి
అధిక్యం : 44065


బండారి లక్ష్మారెడ్డి
ఉప్పల్
అధిక్యం :49030


కాలేరు వెంకటేష్
అంబర్‌పేట
అధిక్యం :24537


ముఠా గోపాల్
ముషీరాబాద్
అధిక్యం : 37797


టి. రాజాసింగ్
గోషామహల్
అధిక్యం : 21457



అక్బరుద్దీన్ ఒవైసీ
చాంద్రాయణగుట్ట
అధిక్యం : 81660



కౌసర్ మొహినుద్దీన్
కార్వాన్
అధిక్యం : 35919


మాజిద్ హుసేన్
నాంపల్లి
అధిక్యం : 3249


మీర్ జుల్ఫికర్ అలీ
చార్మినార్
అధిక్యం : 22853


జాఫర్ హుసేన్ మేరాజ్
యాకుత్‌పురా
అధిక్యం : 878


అహ్మద్ బలాల
మలక్‌పేట్
అధిక్యం : 26106


ఎండి మొబిన్
బహదూర్‌పురా
అధిక్యం : 67025


గూడెం మహిపాల్ రెడ్డి
అధిక్యం : 70791

## ఎల్బీనగర్‌లో బిఆర్ఎస్ గెలుపు సంబరాలు



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్:ఎల్బీనగర్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి విజయం సాధించారు. దీంతో పార్టీనాయకులు, కార్యకర్తలు, అభిమానులు బాణాసంచా కాల్చి సంబురాలు చేసుకున్నారు.ఎమ్మెల్యేగా విజయం సాధించిన సుధీర్ రెడ్డినిపార్టీ కార్యకర్తలు ఎత్తుకొని ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఎమ్మెల్యేగా దేవిరెడ్డి సుధీర్ రెడ్డిగెలుపొందడంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సవంవెల్లివిరిసింది. సుధీరన్న గెలుపు, అభివృద్ధికి మలుపు అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఎక్కడా చూసినా సుధీర్ రెడ్డి జిందాబాద్ అంటూ నినాదాలు వినిపించాయి.





# గ్రాన్యూల్స్ 'సిల్డెనాఫిల్'కు ఏఎన్డీఏ ఆమోదం

హైదరాబాద్, 3 డిసెంబర్ 2023: పెద్ద వారిలోని అధిక రక్తపోటు (పల్మనరీ ఆర్టరీ హైపర్‌టెన్షన్),వ్యాయామ సామర్థ్యం పెరుగుదల చికిత్సకు ఉపయోగించే 'సిల్డెనాఫిల్' ఓరల్ సస్పెన్షన్ కు యూఎస్ ఫుడ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (యూఎస్ ఎఫ్ డీ ఏ) తన సంక్షిప్త కొత్త డ్రగ్ అప్లికేషన్ (ఏ ఎన్ డీ ఏ) ఆమోదించినట్లు గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ సిల్డెనాఫిల్ 10 ఎంజీ/ఎంఎల్ కలదు. ఇది రిఫరెన్స్ లిస్టెడ్ డ్రగ్ (ఆర్ఎల్డీ), రెవాటియో ఫర్ ఓరల్ సస్పెన్షన్ ఇది 10ఎంజీ/ఎంఎల్,వయాట్రీస్ స్పెషాలిటీ ఎల్ఎల్సీ బయో ఈక్వివలెంట్, చికిత్సాపరంగా సమానం. ప్రపంచ ఆరోగ్య సంస్థదీనిని పల్మనరీ ఆర్టరీ హైపర్‌టెన్షన్ చికిత్స కోసం సూచించబడింది.గ్రాన్యూల్స్ ఇప్పుడు యూఎస్ ఎఫ్ డీ ఏ నుంచి మొత్తం 63 ఏఎన్డీఏ ఆమోదం కలిగి ఉంది. (61 ఫైనల్, 2తాత్కాలిక ఆమోదాలు). ఎంఏటీ సెప్టెంబర్ 2023, ఐక్యూవీఐఏ/ఐఎంఎస్ హెల్త్ ప్రకారం సిల్డెనాఫిల్ ఫర్ ఓరల్ సస్పెన్షన్ కోసం ప్రస్తుత వార్షిక యూఎస్ మార్కెట్ సుమారు 43 మిలియన్ల డాలర్లుగా ఉంది.గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ గురించి(బీఎస్ఈ: 532482, ఎన్ఎస్ఈ: గ్రాన్యూల్స్) గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్, 1991లో స్థాపించబడింది. హైదరాబాదులో ప్రధాన కార్యాలయం కలదు. వేగంగా అభివృఎద్ధి చెందుతున్న భారతీయ ఔషధ సంస్థ. అత్యుత్తమ సౌకర్యాలు, కార్యాచరణ నైపుణ్యం, నాణ్యత, కస్టమర్ సేవలకు నిబద్ధతతో ఉంది. యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇంగ్రిడియంట్స్ (ఏపీఐలు), ఫార్మాస్యూటికల్ ఫార్ములేషన్ ఇంటర్మీడియేట్స్ (పీఎఫ్ఐలు), ఫినిష్డ్ డోసేజ్‌లు (ఎఫ్డీలు) నుంచి మొత్తం వాల్యూ చైన్ తయారీలో ఉన్న ప్రపంచంలోని కొన్ని ఔషధ కంపెనీలలో మేము కూడా ఉన్నాం. మా ఉత్పత్తులు భారతదేశం, యూఎస్, యూకే అంతటా కార్యాలయాలతో 80 పైగా దేశాలకు విస్తరించి ఉంది. నియంత్రిత పాక్షిక నియంత్రిత మార్కెట్‌లలోని 300పైగా వినియోగదారులకు పంపిణీ చేయబడుతున్నాయి. కంపెనీకి ఏడు తయారీ కేంద్రాలు ఉండగా వాటిలో ఆరు భారతదేశంలో ఉన్నాయి. యూఎస్ఏలో ఒకటి ఉంది. యూఎస్ ఎఫ్డీఏ,ఈడీక్యూఎం, ఈయూ జీఎంపీ, సీవోఎఫ్ఈపీఆర్ఐఎస్, డబ్ల్యుహెచ్వో జీఎంపీ, టీజీఏ, కే ఎఫ్డీఏ, డీఈఏ, ఎంసీసీ,హలాల్ నుంచి రెగ్యులేటరీ ఆమోదాలను కలిగి ఉంది.సేఫ్ హార్బర్: ఈ డాక్యుమెంట్ విడుదల తేదీ నాటికి కంపెనీ కార్యకలాపాలపై సాధారణ నేపథ్య సమాచారాన్ని అందించడమే ఉద్దేశం. ఇక్కడ ఉన్న సమాచారం సాధారణ సమాచార ప్రయోజనాల కోసం, అంచనాల ఆధారంగా ఉంటుంది. పెట్టుబడిదారులు కంపెనీ షేర్లను సబ్‌స్క్రయిబ్ / కొనుగోలు చేయాలనే సిఫార్సుగా పరిగణించరాదు. కంపెనీ ఎటువంటి ప్రాతినిధ్యాన్ని లేదా వారంటీని ఇవ్వదు. ఇక్కడ ఉన్న ఏదైనా సమాచారం న్యాయమైన, లేదా కచ్చితత్వానికి సంబంధించి ఎటువంటి బాధ్యత లేదా బాధ్యతను అంగీకరించదు. ఈ విడుదలలో నిర్దిష్ట 'ఫార్వర్డ్ లుకింగ్ స్టేట్మెంట్' ఉండవచ్చు. ఈ స్టేట్‌మెంట్‌లు అంచనాలపై ఆధారపడి ఉంటాయి, ఇవి రిస్కులు, అనిశ్చితులకు లోబడి ఉంటాయి. ఇవి వాస్తవ ఫలితాలు ప్రకటనలకు భిన్నంగా ఉంటాయి. వాస్తవ ఫలితాలు మా అంచనాలకు భిన్నంగా ఉండడానికి కారణమయ్యే ముఖ్యమైన అంశాలు.. భారతదేశంలోని ఇతర సాధారణ ఆర్థిక, వ్యాపార పరిస్థితులు, మా వ్యూహాన్ని విజయవంతంగా అమలు చేయగల సామర్థ్యం, మా పరిశోధన, అభివృఎద్ధి ప్రయత్నాలు,వృఎద్ధి, విస్తరణ ప్రణాళికలు సాంకేతిక మార్పులు, రూపాయి, ఇతర కరెన్సీల విలువ, భారతీయ, అంతర్జాతీయ వడ్డీ రేట్లలో మార్పులు, భారత, ప్రపంచ ఔషధ పరిశ్రమలకు వర్తించే చట్టాలు ల, నిబంధనలలో మార్పు, పెరుగుతున్న పోటీ, భారతదేశంలో లేదా మరేదైనా దేశంలో రాజకీయ పరిస్థితులలో మార్పులు, విదేశీ మార్పులు భారతదేశంలో మార్పిడి నియంత్రణ నిబంధనలు. ఏదైనా ఫార్వర్డ్ లుకింగ్ స్టేట్‌మెంట్‌లను అప్‌డేట్ చేయడానికి లేదా సవరించడానికి కంపెనీకి లేదా దాని డైరెక్టర్‌లకు, అనుబంధ సంస్థలు లేదా ఉద్యోగులకు ఎటువంటి బాధ్యత ఉండదు. పాఠకులు వారి స్వంత తీర్పును ఉపయోగించవచ్చు. ఇక్కడ అందించిన సమాచారం ఆధారంగా ఏదైనా విషయంపై నిర్ణయం తీసుకునే ముందు వారి సొంత గణనలను తయారు చేసుకోవాలని సూచించారు. గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ నుంచి ముందస్తు రాతపూర్వక అనుమతి లేకుండా ఈ విడుదలలో ఏ భాగాన్ని పునరుత్పత్తి, కోట్ లేదా సర్క్యులేట్ చేయకూడదు.

## బిఆర్ఎస్ ఎమ్మెల్యే పద్మారావుకు శుభాకాంక్షలు

### తెలిపిన బీఆర్ఎస్ కార్పొరేటర్లు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ నియోజకవర్గం నుండి హ్యాట్రిక్ సాధించిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావు గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్‌లు రాసురి సునీత, సామల హేమ, కంది శైలజ.

## చిలకలగూడాలో బీఆర్ఎస్ నాయకుల సంబరాలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ హ్యాట్రిక్ సాధించడంతో చిలకలగూడా కట్టమైసమ్మ ఆలయం దగ్గర బిఆర్ఎస్ నాయకులు మిఠాయిలు పంచి బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు.

# అభివృద్ధికి పట్టం కట్టిన ఎల్బీనగర్ ప్రజలు

- దేవిరెడ్డి గెలుపు ఎల్బీనగర్ సమగ్రాభివృద్ధికి మలుపు
- స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కె. సంజయ్ కుమార్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃమీకేం కావాలి, నేనేం చేయాలి అంటూ నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సంక్షేమం కోసం పరితపించిన అభివృద్ధి ప్రధాత దేవిరెడ్డి సుదీర్‌రెడ్డిని గెలిపించిన ఎల్బీనగర్ ప్రజలు అభివృద్ధికి పట్టం కాట్టారని స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కె. సంజయ్ కుమార్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం, ఎల్బీనగర్ సమగ్రాభివృద్ధిని కోరుతు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి సంజయ్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి అభివృద్ధి ప్రదాతగా నిలిచిన ఎమ్మెల్యే దేవిరెడ్డిపై ప్రజలు సంపూర్ణ విశ్వాసం ఉంచి గెలిపించారని ఆయన పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం కోసం నిత్యం ఆరాటపడే దేవిరెడ్డి సుదీర్‌రెడ్డి నేతృత్వంలో ఎల్బీనగర్ నియోజకవర్గం మరింత అభివృద్ధి సాధిస్తుందని ఈ సందర్భంగా సంజయ్ కుమార్ ఆకాంక్షించారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నాగులూరి సాయిబాబా ఆధ్వర్యంలో కాంగ్రెస్ విజయోత్సవ సంబరాలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ప్రజలు ఇచ్చిన అఖండ విజయాన్ని హర్షిస్తూ తెలంగాణ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ జంట నగరాలకు సంబంధించిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు శ్రీ నాగులూరి సాయిబాబా ఆధ్వర్యంలో సికింద్రాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ కార్యకర్తలు ముఖ్య నాయకులు మహిళ సోదరీమణులతో కలిసి పెద్ద ఎత్తున విజయోత్సవ ర్యాలీని నిర్వహించిడం జరిగింది. దారి పొడుగునా ప్రజలందరూ శ్రీ నాగులూరి సాయిబాబాను కలిసి పెద్ద ఎత్తున అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా శ్రీ నాగులూరి సాయిబాబా మాట్లాడుతూ జంట నగరాలలో కాంగ్రెస్ పార్టీ ఆశించిన స్థాయిలో రాణించకపోవడం విచారకరమే అని, కాని తెలంగాణ రాష్ట్రంలోని ప్రజాస్వామ్యాన్ని కోరుకున్న వారి విజయంగా పేర్కొన్నారు. ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ విజయానికి దోహదపడిన ప్రతి ఒక్కరికి ఆయన హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## శ్రీకాంతాచారి జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

### అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాథం

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃతెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధించ డంలో ముఖ్య భూమిక పోషించిన అమరుడు శ్రీకాంతాచారి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని అఖిల భారత విశ్వకర్మ మహాసభ అధ్యక్షులు కౌలె జగన్నాదం డిమాండ్ చేశారు. అమరుడు శ్రీకాంతాచారి ఆశయాల సాధన లో భాగంగా రాబోయే ప్రభుత్వం యువతకు ఉద్యోగావకాశాల కల్పించి నియామకాల ఆకాంక్షను నెరవేర్చాలన్నారు. తెలంగాణ ప్రజలు కోరిన విధంగా ప్రజాస్వామ్య పాలన సాగాలన్నారు. తెలంగాణ ప్రజలు ఆశించిన సుపరిపాలన రావాలని, ముఖ్యంగా కొత్తగా ఏర్పడేబోయే ప్రభుత్వం పేదల ప్రభుత్వం కావాలని ఈ సందర్భంగా జగన్నాదం ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత విశ్వకర్మ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకోజు లింగాచారి, రాష్ట్ర కోశాధికారి ఆవంచ మురళి, రాష్ట్ర మహిళా గౌరవ అధ్యక్షురాలు పట్నాల సావిత్రి పాల్గొన్నారు.



## సుధీర్ రెడ్డి గెలుపుకు సహకరించిన ప్రజలకు కృతజ్ఞతలు

### తెలిపిన అందోజు సత్యం చారి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్:ఎల్బీనగర్ బి ఆర్ ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి గెలువుకు కృఎషి చేసిన ప్రతి ఒక్కరికి హస్తినాపురం డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షులు అందోజు సత్యంజారి కృఎతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో చేసిన అభివృఎద్ధి తో పాటు ప్రజల మధ్య మమేకమై నా సుధీర్ రెడ్డికి ఓటమి లేదని ఎల్బీనగర్ ప్రజలు మరో మారు నిరూపించారని అన్నారు. ప్రభుత్వం అధికార పార్టీ అయినా ప్రతిపక్షమైన ఎల్బీనగర్లో అభివృఎద్ధి ఆగదని ఆయన పేర్కొన్నారు. గత రెండు పర్యాయాలు టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మొత్తం గెలువు పవనాలు వీస్తున్న ఎల్బీనగర్లో స్థానం దక్కించుకోలేకపోయిందని నేడు టిఆర్ఎస్ అభ్యర్థి సుధీర్ రెడ్డి గెలువుకు వ్యక్తి ముఖ్యమని నిరూపించి విపక్షాలకు సవాలు విసిరాలని ఆయన అన్నారు. విపక్షాలు ఎన్ని ప్రలోభాలకు గురిచేసిన ఎల్బీనగర్ ప్రజలు స్థానికులకే పట్టం కట్టడం గర్వించదగ్గ విషయమని ఆయన హర్షం వ్యక్తం చేశారు.

# జన సమితి సంబరాలు



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : రాష్ట్రంలో నిరంకుశ, నియంత పాలన అంతంతో తెలంగాణ జన సమితి సంబరాలు చేసుకుంది. కాంగ్రెస్ పార్టీ విజయంతో కుటుంబ పాలనకు చరమగీతం పాడినట్లు అయిందని తెలంగాణ జన సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం నరసయ్య అభిప్రాయపడ్డారు. తెలంగాణ జన సమితి మద్దతు పలికిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో జన సమితి కార్యకర్తలు నాయకులు సంబరాలు చేసుకున్నారు ఆర్టీసీ క్రాస్ రోడ్స్ చిక్కడపల్లి ప్రాంతంలో బాణాసంచా పేల్చి మిఠాయిలు పంచాంగం. ఈ సందర్భంగా నరసయ్య మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల సాధన కోసం కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలికిన ఓటర్లకు తెలంగాణ ఉద్యమకారులకు తెలంగాణ జన సమితి నాయకులకు కృఎతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి నగర బీసీ సెల్ అధ్యక్షుడు ఎస్ జస్వంత్ కుమార్ ముషీరాబాద్ కన్వీనర్ మెరుగు శ్రీనివాస్ యాదవ్ అడిగ్మెట్ డివిజన్ అధ్యక్షుడు కాకునూరి సుధాకర్, రామ్ నగర్ డివిజన్ అధ్యక్షుడు, పులిపాటి సుధాకర్, గాంధీనగర్ డివిజన్ అధ్యక్షుడు రవీందర్ యాదవ్ కవాడిగూడ డివిజన్ అధ్యక్షుడు అజయ్ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెంకటయ్య నగర కార్యదర్శి పున్ రెడ్డి జైపాల్ రెడ్డి, నాయకులు బొల్లి రాజు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ విలేజ్ రెవెన్యూ ఆఫీసర్స్ జేఏసి ప్రత్యేక స్వాగతం-చైర్మన్ గోల్కొండ సతీష్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః పేద ప్రజలకోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి ఒక్క సంక్షేమ పథకంతోపాటు ప్రభుత్వ భూముల రక్షణ,ప్రైవేట్ భూముల హక్కుదారుల హక్కులను కాపాడుతూ ప్రభుత్వ,ప్రజలమధ్యలో అద్భుతమైన పాలన జరిగేలా ఉండేందుకుగాను గ్రామ పరిపాలన ఉండాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఆనాడు ప్రవేశపెట్టిన గ్రామ రెవెన్యూ వ్యవస్థను మరలా పునరుద్ధరించాలని తెలంగాణ రాష్ట్ర విలేజీ రెవెన్యూ ఆఫీసర్స్ జే.ఏ.సి. చైర్మన్ గోల్కొండ సతీష్ కోరారు. ఆదివారం తన కార్యాలయంలో ఏర్పాటు చే సిన విలేకరుల సమావేశంలో గోల్కొండ సతీష్ మాట్లాడుతూ బి.ఆర్.ఎస్. ప్రభుత్వం వి.ఆర్.ఓ. వ్యవస్థను రద్దు చేసి, వి.ఆర్.ఓ.లను ఇతర శాఖల్లోకి బలవంతంగా పంపించిందని, ఈ నిర్ణయం వెనుక సి.ఎం. కె.సి.ఆర్.కు మరో ఉద్దేశ్యం ఉండడంవల్లనే, వి.ఆర్.ఓ. వ్యవస్థను అవినీతిమయంగా చూయించి, కావాలనే వి.ఆర్.ఓ. వ్యవస్థను రద్దుచేసి, తమ పట్టుంగడుపుకుందని ఆయన ఏద్దేవా చేశారు. రాష్ట్రంలో ఉద్యోగ భర్తీలు లేక నిరుద్యోగులు రోడ్డు



పాలుఅయ్యారని,కలెక్టర్ల వ్యవస్థను గుప్పెట్లో పెట్టుకుని ఇష్టారాజ్యంగా పాలనను కొనసాగించారన,ఇ ఆనేక అక్రమాలకు పాల్పడిన పాలనను ప్రజలు గుర్తించి,నేడు కాంగ్రెస్ పార్టీకి పట్టంకట్టి సరియైన సమయంలో గొప్ప నిర్ణయాన్ని తీసుకుని తగిన తీర్పు ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. సి.ఎం. కె.సి.ఆర్. గ్రామ పరిపాలనను అంతంచేసి,ప్రభుత్వ ఉద్యోగులమధ్య ప్రజలమధ్య దూరాన్ని పెంచారని,ధరణివల్ల పేద ప్రజలకు చెందిన భూములన్ని చేజారిపోయావని, భూకబ్జా దారుల గుప్పెట్లో ఆనేక భూములు ఉన్నాయని, రెవెన్యూ శాఖను సి.ఎం. తనవద్దే ఉంచుకుని ఒక సిసిఎల్ఏ పోస్టును నియమించకుండా సి.సి.ఎల్.ఏ. కార్యాల యాన్ని నిర్మించకుండా కాలయాపన చేశారని ఆయన చెప్పారు. టి.ఆర్.ఎస్.,బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో పలు మార్లు వి.ఆర్.ఓ. లను,ఆర్.ఐ .లను, ఏమ్మార్వోలను తిట్టడం ప్రజలు గుర్తించి బి.ఆర్.ఎస్.కు తగిన గుణపాఠం నేర్పారని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో సెక్రెటరి జనరల్ హరాలే సుధాకర్, అడిషనల్ సెక్రెటరి జనరల్ పల్లెపాటి నరేష్,వైస్ చైర్మన్ ప్రతిభ, కో-చైర్మన్ రవి నాయక్,వైస్ చైర్మన్ రవీందర్, కృష్ణా గౌడ్,మౌలాపా. శంకర్‌లు పాల్గొన్నారు.

## గాంధీ భవన్‌వద్ద విజయోత్సవ సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కురాకుల కృష్ణ

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీకి జరిగిన ఏన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంపట్ల కార్వాన్ నియోజకవర్గం "ఏ"బ్లాకు అధ్యక్షులు కురాకుల కృష్ణ, "బి" బ్లాకు అధ్యక్షులు చంటిబాబుల ఆధ్వర్యంలో ఆదివారం గాంధీ భవన్ ప్రాంగణంవద్ద కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి 10ఏళ్ళపాటు నియంతలా పాలించిన సి.ఎం.కె.సి.ఆర్.కు రాష్ట్ర ప్రజలు తగిన గుణపాఠం నేర్పి,కాంగ్రెస్ పార్టీకి పట్టంకట్టారని,రాష్ట్రంలో అవినీతి,లంచగొండి, నియంత,కుటుంబ పాలనకు రాష్ట్ర ప్రజలే ఏకమై సి.ఎం. కె.సి.ఆర్.కు చుక్కలు చూపించి, కాంగ్రెస్ పార్టీకి అధికారం అప్పగించారని వారు చెప్పారు. రాష్ట్ర ప్రజలు బి.ఆర్.ఎస్.,బి.జె.పి. పార్టీలు లోపాయికారిగా ఉంటూ ప్రజలను మోసం చేసేందుకు చూశారని,అందుకే రాష్ట్ర ప్రజలే ఈ రెండు పార్టీలకు తగిన గుణపాఠం నేర్పి,కాంగ్రెస్ పార్టీకి అధికారాన్ని అప్పగించారని,కాంగ్రెస్ పార్టీకి పట్టంకట్టినందుకు రాష్ట్ర ప్రజలందరికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ ఉపాధ్యక్షులు పరమానందం,ప్రధాన కార్యదర్శి ముంగి రఘుపాల్‌రెడ్డి,ఆకుల చంద్రశేఖర్,



మహిళా ఏ బ్లాకు అధ్యక్షురాలు వనజా,బి బ్లాకు అధ్యక్షురాలు షకీలాతోపాటు డివిజన్ అధ్యక్షులు రాంకుమార్,ప్రేమ్‌కిశోర్, గజ్రే కిషన్,హబీబ్, కీర్తి, రాకేష్, గోవర్ధన్‌రెడ్డి,నర్సింహారెడ్డి, వంశీ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## కార్వాన్ ఎమ్మెల్యేగా ఎన్నికైన కౌసర్‌మోహియుద్దీన్‌కు ఎన్నిక ధృవీకరణ పత్రాన్ని అందజేసిన రిటర్నింగ్ అధికారి కొమురయ్య




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కార్వాన్ నియోజకవర్గం ఏమ్మెల్యేగా మూడోసారి ఏన్నికైన ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ హ్యాట్రిక్ రికార్డును సాధించారు. ఆదివారం మాసబ్‌ట్యాంక్‌లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్వాన్ నియోజకవర్గం డి.ఆర్.సి. కేంద్రంలో జరిగిన ఏన్నికల కౌంటింగ్ కేంద్రంలో ప్రత్యేకంగా కార్వాన్ నియోజకవర్గం ఏన్నికల రిటర్నింగ్ అధికారి కొమురయ్య,ఓట్ల లేక్కింపు పూర్తి అయిన తర్వాత కార్వాన్ విజేతగా మజ్లీస్ పార్టీ అభ్యర్థి కౌసర్‌మోహియుద్దీన్‌కు ఏన్నిక గెలుపు ధృవీకరణ పత్రాన్ని ప్రత్యేకంగా అందజేశారు. అనంతరం కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ మాట్లాడుతూ తనను మూడోసారికూడ కార్వాన్ ఏమ్మెల్యేగా గెలిపించినందుకు తాను కార్వాన్ నియోజకవర్గం ప్రజలకు ఎంతో రుణపడి ఉన్నానని ఆయన చెప్పారు. తన గెలుపుకు అన్ని విధాలుగా ఎంతో కృషి చేసిన వారందరికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ తెలిపారు.

## గోషామహల్ ఎమ్మెల్యేగా విజయం సాధించిన టి. రాజాసింగ్‌ను సత్కరించిన రిధేష్ జాగిర్దార్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గోషామహల్ నియోజకవర్గం ఏమ్మెల్యేగా మూడోసారి విజయం సాధించి,హ్యాట్రిక్ రికార్డును సాధించిన టి. రాజాసింగ్‌ను ఆదివారం ప్రత్యేకంగా లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ ట్రస్టీ రిధేష్ జాగిర్దార్ కల్సి ఆయనను ఘనంగా సత్కరించి, అభినందనలు తెలియజేశారు. రాజాసింగ్ గెలుపు హిందూత్వానికి నాందీఅని,గోషామహల్ నియోజకవర్గం ప్రజలు ఆయనను మూడోసారి గెలిపించినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు.

## కాంగ్రెస్ పార్టీకి శుభాకాంక్షలు తెలిపిన టిజిఓ రాష్ట్ర అధ్యక్షురాలు వి. మమత,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. సత్యనారాయణ

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాష్ట్ర అసెంబ్లీకి జరిగిన ఏన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మెజారిటీని సాధించిన నేపథ్యంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు వి. మమత,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. సత్యనారాయణలు ఆదివారం ప్రత్యేకంగా నూతనంగా ఏర్పాటు అవుతున్న కొత్త ప్రభుత్వానికి ప్రత్యేకంగా శుభకాంక్షలు తెలియజేశారు. నూతన ప్రభుత్వం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలోకి పురోభివృద్ధిని సాధించాలని వారు ఆకాంక్షించారు. నూతన ప్రభుత్వానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపిన వారిలో టి.జి.ఓ. నాయకులు ఎస్. సహదేవ్,రవీందర్‌కుమార్, గండూరి వేంకటేశ్వర్లు, ఎం.బి. కృష్ణా యాదవ్,బి. వెంకటయ్య,టి. లక్ష్మణ్ గౌడ్,కృష్ణామూర్తి తదితర నాయకులు ఉన్నారు.

ముషీరాబాద్‌లో ప్రతి రౌండ్‌లో బీఆర్ఎస్ ఆధిక్యం సాధించిందని, ఈ గెలుపును ఇచ్చిన నియోజకవర్గ ఓటర్లకు బీఆర్ఎస్ యువనేత ముఠాజయసింహా కృతజ్ఞతలు తెలిపారు. తాము చేసిన ప్రజాసంక్షేమాలే తమను గెలిపించాయని అన్నారు. గొప్ప మెజారిటీని కూడా ప్రజలు ఇవ్వడం విశేషమన్నారు. తమపై నమ్మకంతో ఓటువేసి గెలిపించినప్రజల సంక్షేమానికి పునరంకితమవుతామని ముఠాజయసింహ అన్నారు. **-ముషీరాబాద్,మేజర్‌న్యూస్**





ముషీరాబాద్ లో 37797 వేల మెజారిటి తో గెలుపొందిన బి ఆర్ ఎస్ అభ్యర్థి ముఠా గోపాల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అంజన్ కుమార్ యాదవ్ కు 37410 బిజెపి అభ్యర్థి పూస రాజు కు 35443 ఓట్లు వచ్చాయి. **ముషీరాబాద్ మేజర్ న్యూస్**

## గెలిచిన డాక్టర్ ఎమ్మెల్యే అభ్యర్థులకు అభినందనలు
### టి.జూడా రాష్ట్ర అడ్వైజర్ డాక్టర్ రాజీవ్ నాయక్

హిమాయత్‌నగర్ , మేజర్ న్యూస్ తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో 15 మంది డాక్టర్ అభ్యర్థులను మునుపెన్నడు లేని విధంగా ప్రజలు గెలిపించడం శుభపరిణామమని టి.జుడా అడ్వైజర్, పల్మనాలజి ఎండి , డాక్టర్ రాజీవ్ నాయక్ అన్నారు. ఈమేరకు ఆదివారం మాట్లాడు తూ... గెలిచిన ఎమ్మెల్యేలు ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా అందివచ్చిన ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోనవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల కష్టసుఖాల్లో నిరంతరం భాగస్వాములు అవుతూ సరికొత్త పాలనకు మార్గదర్శకం చేయాలని ఆశిస్తున్నామని పేర్కొన్నారు. మనందరికి తెలిసిన విధంగా ప్రపంచంలోనే కష్టతరమైనది వైద్య విద్య . ఎంతో కష్టపడి చదివితే కాని డాక్టర్ కాలేని మనం అందరికి విలువైన ఆరోగ్యాన్ని అందించడం కొసం అహర్నిషలు పాటుపడుతుంటామని అన్నారు. అటువంటి వైద్యరంగం నుండి ప్రజా ప్రతినిధిగా మారిన మీరు మరింత బాధ్యతాయుతంగా సమాజంలో నడుచుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.





ముషీరాబాద్ నియోజక వర్గం బీ ఆర్ ఎస్ అభ్యర్థి ముఠా గోపాల్ ఎమ్మెల్యే గా గెలిచినట్లు గా అధికారులు ఇచ్చిన సర్టిఫికేట్ తో ముఠా గోపాల్ ఇలా సందడి చేశారు/ **ముషీరాబాద్ మేజర్ న్యూస్**

# ఉప్పల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ఘన విజయం

## 49429 ఓట్ల మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థిపై విజయం



కాప్రా, మేజర్‌న్యూస్ : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఉప్పల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ జెండా ఎగిరింది. కీసర మండలం బోగరం హోలీమేరి కాలేజీలో నిర్వహించిన ఎన్నికల ఫలితాల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ఘనవిజయం సాదించారు. మోదటి రౌండ్ నుంచి ఆదిపత్యాన్ని కనపరుస్తూ వస్తున్న బండారి లక్ష్మారెడ్డి ప్రతి రౌండ్లో అదిక్యం దిశగా ముందుకు సాగారు. చివరి రౌండ్లో కాంగ్రెస్ అభ్యర్థి మందుముల పరమేశ్వర్రెడ్డి 33 ఓట్ల అదిక్యం సాదించిన మోత్తంగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి లక్షమూప్పాయి రెండు వేల నాలుగు వందల ముప్పాయిమూడు ఓట్లు సాదించగా తన సమీప కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎనభైమూడు వేల నాలుగు ఓట్లు సాదించారు. బిజేపి అభ్యర్థి ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ నలభై ఆరువేల తొమ్మిది వందల డెభైఆరు ఓట్లు సాదించారు. 49429 ఓట్ల భారీ మెజార్టీతో లక్ష్మారెడ్డి ఘనవిజయం సాదించారు. ఘన విజయం సాదించిన లక్ష్మారెడ్డికి పలువురు కార్పొరేటర్లు, బిఆర్ఎస్ నాయకులు అభినందనలు తెలిపారు. లక్ష్మారెడ్డి ఘన విజయం సాదించడంతో ఉప్పల్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో బిఆర్ఎస్ నాయకులు అభిమానులు బాణసంచా కాల్చి మిఠాయిలు పంచుకుని సంభరాలు జరువుకున్నారు.

# దానం గెలుపుపై హిమాయత్ నగర్‌లో మిన్నంటిన విజయోత్సవ సంబరాలు.

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ఖైరతాబాద్ టిఆర్ఎస్ అభ్యర్థి దానం నాగేందర్ గెలువు పట్ల హిమాయత్ నగర్ లో సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దంపతులు గడ్డం మహాలక్ష్మి , సీనియర్ నాయకులు జి. రామన్ గౌడ్ లను కార్యకర్తలు భుజాలపై ఎత్తుకొని తమ అభిమానాన్ని చాటుకున్నారు. మిఠాయిలు పంచుతూ ,టపాసులు పేలుస్తూ దక్కిన ఘనవిజయం పై తమ హర్షాన్ని పండగల జరిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దంపతులు మాట్లాడుతూ... దానం నాగేందర్ గెలువులో హిమాయత్ నగర్ బిఆర్ఎస్ కార్యకర్తలు ,నాయకుల పాత్ర వెలకట్టలేనిదని అన్నారు. పార్టీ విజయం కోసం అహర్నిశలు కష్టపడి తుదకు విజయ గమ్యాన్ని ముద్దాడిన నాయకులకు , కార్యకర్తలకు కృఎతజ్ఞతలు తెలిపారు. ప్రజా సంక్షేమ పాలన అందించిన కేసీఆర్ , ప్రజా తీర్పును గౌరవిస్తూ హుందాగా ప్రవర్తించడం ఆనందంగా ఉందని అన్నారు. కెసిఆర్ సారధ్యంలో దానం నాగేందర్ సూచనలతో రానున్న రోజుల్లో పార్టీ కార్యక్రమాల్లో తామంతా చురుకుగా పాల్గొంటామని వెల్లడించారు. సూపరి పాలనకు అర్థం వచ్చేలా తెలంగాణ పథకాలను దేశవ్యాప్తంగా చేసి నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దిన కెసిఆర్ కు ప్రజలు ఎల్లప్పుడూ రుణపడి ఉంటారని అన్నారు.



దానం నాగేందర్ గెలువుతో హిమాయత్ నగర్ డివిజన్ అభివృఎద్ధిలో ఘనపాటిగా నిలవనున్నదని చెప్పారు. ఈ విజయోత్సవ సంబరాలలో డివిజన్ కార్యకర్తలు ,నాయకులు , మహిళలు,అభిమానులు ,ఆత్మీయులు ,శ్రేయోభిలాషులు ,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 'చెక్కుచెదరని ఓటు బ్యాంకుతో బీఆర్ఎస్ అభ్యర్థి ముఠాగోపాల్ గెలుపు'



ముషీరాబాద్‌మేజర్‌న్యూస్ ःముషీరాబాద్‌లో సిట్టింగ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే తన స్థానాన్ని నిలుపుకున్నాడు. కాంగ్రెస్ గాలిలో కొట్టుకుపోకుండా గట్టిగా నిలిచి గెలిచిన బీఆర్ఎస్‌నేత ముఠాగోపాల్.తన ఓటు బ్యాంక్ చెక్కుచెదరలేదు. గంగపుత్రులు, మజ్లిస్, దళితులు, మహిళలు...అన్నిసామాజిక వర్గాల ప్రజలు ముఠాగోపాల్‌కు మద్దతుగా నిలిచారు. యువత ,అన్ని కులసంఘాల ఓట్లు చెక్కుచెదరలేదు. చేసిన అభివృద్ధి పనులు ముఠాగోపాల్‌ను గెలిపిం చాయి .తనయుడు యువనేత ముఠాజయసింహ నేతృత్వంలో యువత ,పార్టీశ్రేణులు అన్ని డివిజన్‌ల్లో విశేష కృషిచేసి ముఠాగోపాల్‌ను గెలిపించారు. ముఠాగోపాల్‌కు బీఆర్ఎస్ పార్టీకి 75207 ఓట్లు వచ్చాయి .37797 ఓట్ల మెజారిటీతో కాంగ్రెస్ అభ్యర్థి అంజన్‌పై ముఠాగోపాల్ గెలిచారు. అంజన్‌కుమార్ యాదవ్ కాంగ్రెస్ అభ్యర్థికి 37410ఓట్లు వచ్చాయి.పూసరాజు బీజేపీ అభ్యర్థికి 35423 ఓట్లు వచ్చాయి. .సీపీఎం దశరథకు 835 ,బీఎస్పీ పి.నరేందర్‌కు 617 ఓట్లు వచ్చాయి.ఓటర్లు 301811 మొత్తం ఓట్లు. పోలైన ఓట్లు 151920.నోటాకు 1332 ఓట్లు రావడం విశేషం. మొత్తం 31మంది ఎన్నికల్లోపోటీపడ్డారు. స్వతంత్ర అభ్యర్థులకు అధికశాతం 2అంకెల ఓట్లు మాత్రమే పడ్డాయి. 12మందికి మూడు అంకెల ఓట్లు వచ్చాయి.మొదటి స్థానంలో ముఠాగోపాల్ నిలవగా, రెండో స్థానంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అంజన్‌కు మార్ యాదవ్ నిలిచాడు. మూడోస్థానంలో బీజేపీ అభ్యర్థి పూసరాజు నిలిచాడు.

# కూనంనేని గెలుపుపై మగ్ధుం భవన్‌లో విజయోత్సవాలు

హిమాయత్నగర్ ,మేజర్ న్యూస్ ః కొత్తగూడెంలో సిపిఐ తరువున పోటీ చేసిన రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ఘన విజయాన్ని సాధించడం పట్ల పార్టీ రాష్ట్ర కార్యాలయంలో సంబరాలు మిన్నంటాయి.నాయకులు ,కార్యకర్తలు మిఠాయిలు పంచుకోని,పెద్ద ఎత్తున బాణా సంచా కాల్చారు.సిపిఐ,మిత్రపక్షం కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈసందర్భంగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడా వెంకటరెడ్డి మాట్లాడుతూ... నిరంకుశపాలన పై ప్రజలు గెలిచారన్నారు.ఈ ఎన్నికల్లో సిపిఐ,మిత్రపక్షం కాంగ్రెస్ విజయం కోసం తీవ్రంగా శ్రమించాయని తెలిపారు.శ్రమకు తగినట్లుగా ప్రజలు తీర్పు ఇచ్చారని చెప్పారు.కొత్తగూడెంలో తమ పార్టీ అభ్యర్థి సాంబశివరావు విజయం సాధించడం ద్వారా తమ పార్టీకి అసెంబ్లీలో ప్రాతినిధ్యం లభించిందని చెప్పారు.ఈ అవకాశాన్ని ఉపయోగించుకోని ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తూ ప్రజలకు మరింత చేరువవు తామని వెల్లడించారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి సలహాలు ఇస్తూ ఈ



విజయం స్ఫూర్తితో పార్టీ బలోపేతానికి కష్టపడుతామని వెంకటరెడ్డి పేర్కొన్నారు.ఈ విజయోత్సవాల్లో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈటి.నరసింహ, ఎన్.బాల మల్లేష్, కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్,ఆందోజు రవీందచ్రారి, మహిళా సమాఖ్య ప్రధానకార్యదర్శి నేదునూని జ్యోతి ,సిపిఐ జిల్లా కార్యదర్శి ఛాయాదేవి, సమితి సభ్యులు బి.వెంకటేశం,పానుగంటి పర్వతాలు,మోటూరి ప్రసాద్,నగర నేతలు నెర్లెకంటి శ్రీకాంత్,సిపిఐ తాండూరు జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి పండిత్, నాయకులు బాలక్రుష్ణ చైతన్య యాదవ్,కొమురెల్లి బాబు,జె.కుమార్ ,అకిల్ తదితరులు పాల్లొన్నారు.

# శ్రీ కాంతాచారికి ఎమ్మెల్యే దేవిరెడ్డి నివాళులు



వనస్థళిపురం,మేజర్‌న్యూస్ःతెలంగాణ మలి ఉద్యమ కారుడు, అమరుడు శ్రీకాఒతాచారి వర్ధంతిని పురస్కరించుకొని ఎల్బీనగర్ లోని శ్రీకాంతాచారి విగ్రహానికి ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల్లోనే ఉంటాం... ప్రజల కోసమే పనిచేస్తాం

## శేరిలింగంపల్లి కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్

గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : ఎన్నికల్లో గెలువు, ఓటములు సహజమని శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వి.జగదీశ్వర్ గౌడ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ ప్రజాతీర్పును గౌరవిస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీపై ,తన నాయకత్వం మీద నమ్మకం ఉంచి శేరిలింగంపల్లి ప్రజలు (109930) ఓట్లు వేసి తనను కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించిన ప్రజానీకానికి ఎల్లవేళలా రుణపడి ఉంటానని,నా వెంట నడిచిన నియోజకవర్గ ప్రజానీకానికి జగదీశ్వర్ గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. శేరిలింగంపల్లి ప్రజల్లోనే ఉంటామని, ప్రజల కోసమే పనిచేస్తామని జగదీశ్వర్అ గౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అఖండ మెజారిటీ అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు.టీపీసీసీ అధ్యక్షులు.రేవంత్ రెడ్డి నాయకత్వంలో మునుముందు పార్టీ బలోపేతానికి కృఎషి చేస్తామని అన్నారు.



# ప్రజాగ్రహానికి గురైన బిఆర్ఎస్ చిత్తుగా ఓడిపోయింది

**- ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్**



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో నియంతృఎత్వం అంతమై ప్రజాస్వామ్యం ప్రాణం పోసుకోవడం శుభపరిణామమని ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ పేర్కొన్నారు. హైదరాబాద్, లిబర్టీ, ఆప్ రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం జరిగిన విలేఖరుల సమావేశం డాక్టర్ దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ .... మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ అహంకార ధోరణి, నియంత పాలనే ప్రజాగ్రహానికి దారితీసి బిఆర్ఎస్ చిత్తుగా ఓటమి చెందిందని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటుకు పూర్తి మెజారిటీ సాధించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నేతలు రేవంత్ రెడ్డి, మల్లు బట్టి విక్రమార్క కు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. అవినీతిని అంతం చేసి ,ఇచ్చిన 6 గ్యారెంటీ లను, వివిధ హామీలను సక్రమంగా అమలు చేసి కాంగ్రెస్ ప్రజలకు సుపరిపాలన అందించాలని డాక్టర్ దిడ్డి సుధాకర్ విజ్ఞప్తి చేసారు. ఈ సమావేశంలో ఆప్ తెలంగాణ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాము గౌడ్, డా. పాండురంగ రావు, రాష్ట్ర నేతలు వినయ్ రెడ్డి, జిల్లోజు హేమ, తదితరులు పాల్గొన్నారు.